# 33

# నా సిలువ

## మత్తయి 10:37-39; 16:24-26; మార్కు 8:34-37; లూకా 9:23-25; 14:26, 27; రోమీయులకు 6:1-11; గలతీయులకు 2:20, 21; 6:14; ఫిలిప్పీయులకు 1:21

*"తన సిలువను ఎత్తికొని నన్ను వెంబడింపనివాడు నాకు పాత్రుడు కాడు"*
*(మత్తయి 10:38).*

యేసు ఆయన సిలువను కలిగియున్నాడు, నీవు నీ సిలువను, మరియు నేను నా సిలువను కలిగియున్నాము. ఆయన సిలువ ప్రాముఖ్యతను పెంచుట సులభము; నీ సిలువను మరియు నా సిలువను నిర్లక్ష్యం చేయడం చాలా సులభం. మనము సిలువను అంగీకరించకపోతే, ఆయన సిలువను కలిగియుండలేం. మనం సిలువను ఎత్తికొనునంతవరకు మన జీవితములను ఆలోచనచేస్తే ఆయన సిలువ వ్యర్థం. బహుశా నేను ప్రపంచమును మార్చలేక పోవచ్చును, కాని దేవుడు నన్ను మార్చగలడు. నా కొరకు ఎవరూ నీతి మార్గములో నడవలేరు. "పెద్ద నేను" అను దానిని నేను త్యాగం చేసి "ఆయన గొప్ప" అను దానిని పొందాలి. నాలో ఉన్న పూర్ణమైన మంచి ఏమనగా నాలో ఉన్న క్రీస్తే (గలతీయులకు 2:20, 21). యేసు సిలువ మీద నాకు *బదులుగానే* కాక, నా *కొరకు* కూడా మరణించాడు.

మనము, కూడా, చనిపోదుము, శ్రమపొందుదుము, మరియు మన సిలువను ఎత్తికొందుము. ఆయన సిలువ ఆయన మోసాడు; మనముకూడా మన సిలువను మోయాలి. మనము కృపావరమును కలిగియున్నాము, కాని సత్క్రియలను కూడా మనము కలిగియుండాలి. కృపను సంపాదించుకోలేం, కాని అది మన ప్రయాసను కోరుతుంది. రక్షణ ఎప్పుడు "లోపలికి రమ్ము, రక్షకుడా, కాని బయట ఉండుము, ప్రభువా" అనులాగున ఉండదు. "మనము సిలువను మోయుచున్న యెడల అది కిరీటమును ధరింపజేయును"[1] అని మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ చక్కగా చెప్పాడు. నీ మెడలో ఉన్న సిలువ, నీ వీపున ఉన్న సిలువకు బదులుగా ఉండనేరదు.

"చవకైన కృప" అనునది లేదు, మరియు చవకైన సిలువ లేదు. సహించడం సులువైనది. నిజమైన క్రైస్తవ ప్రేమను ఆచరించుట ఖరీదైనది.

వాక్య భాగం దగ్గరకు వెళ్ళుదాము: "ఎవడైనను నన్ను వెంబడింపగోరినయెడల తన్ను తాను ఉపేక్షించుకొని, ప్రతిదినమున తన సిలువను ఎత్తుకొని నన్ను వెంబడింప వలెను" (లూకా 9:23; చూడు మత్తయి 16:24; మార్కు 8:34). నా సిలువను ఎత్తి కొనుట అనగా అర్థమేమి?

(1) *నా సిలువ ప్రత్యేకమైనది.* సిలువను ఎత్తుకొనుమన్నది యేసు కోరిన విషయములన్నిటిలో గొప్పది. ఆయన శరత్తు సిద్ధాంతపరమైనది, అసహనీయమైనది, ఆదేశకం, మరియు నిత్యము ముఖ్యమైనది. "లోపలనైన" ఉండు లేదా "బయటనైన" ఉండు అని యేసు చెప్పాడు. "అయితే లు, మరియు లు, లేదా కాని లు" అనువాటిని ఆయన ఇవ్వలేదు. "ఎవడైనను తన సిలువను మోసికొని నన్ను వెంబడింపని యెడల వాడు నా శిష్యుడు కానేరడు" (లూకా 14:27). "ఆ ప్రకారమే మీలో తనకు కలిగినదంతయు విడిచిపెట్టనివాడు నా శిష్యుడు కానేరడు" (లూకా 14:33) అని యేసు చెప్పాడు. మరణము కొరకు సిలువ పిలుచుచున్నది. స్వార్థమునకు; పాపమునకు మరియు సమాజమునకు మనము మరణించవలెను. సిలువలు చాలా వెలయైనవి. ప్రాథమికముగా, మనకు మూడు సమస్యలు మాత్రమే ఉన్నాయి: "నాకు, నా యొక్క మరియు నేను" అనునవి. మనము ఈ మూడింటి కొరకు మరణించవలయును! సిలువను గూర్చిన లోతులేని భావాలకు ఫలితం బలహీనమైన క్రైస్తవులు. సిలువ విషయములో మనం రాజీపడలేం. క్రైస్తవ జీవితము ఎల్లప్పుడు సులభమైనది మరియు ఆనందమయమైనది కాదు. మనము వెల చెల్లించవలయునా? మన విషయమై మనం చనిపోవుటకు యిష్టపడుదుమా? మనకు మనమే మన హక్కులను విడిచిపెట్టగలమా? యేసే ప్రభువు. తప్పిపోయిన పాపులముగా మనలను మనము ఒప్పుకోవాలి మరియు విధేయతగల విశ్వాసమును ఆయనయందు ఉంచవలయును.

మనము దేవునియందు నమ్మకముంచవలయునని మనకు తెలుసు. దేవుడు మనయందు నమ్మకముంచియున్నాడని కూడా మనము తెలుసుకొనవలసిన అవసరమున్నది. పత్రికలు జీవించుటకు గల శక్తిని సిలువను గూర్చిన చరిత్రగల సువార్తలలో కనుగొనగలము. మనము క్షమింపబడిన వారము – తాత్కాలికమైన విడుదలకాదు. మనము రక్షింపబడినది నేరస్తులవలె జీవించుటకు కాదు. "ఆయన యొక్క మంచి ఆనందము కొరకు ఆలోచించుటకు మరియు పనిచేయుటకు" మనలో దేవుడు జీవిస్తున్నాడని మనము ఎప్పటికీ మర్చిపోకూడదు (ఫిలిప్పీయులకు 2:13). ఘనత కలిగిన పాత్రలుగా క్రైస్తవులు మారవలయును (2 తిమోతి 2:20, 21). దేవునితో మన సొంత వ్యక్తిగత సంబంధమును పెంచుకొని కొనసాగించుకొనవలయును. సందేహముతో జీవించుతూ విశ్వాసమును దర్శించలేం. మనం విశ్వాసముతో జీవించాలి మరియు అనుమానములను విడచిపెట్టాలి.

(2) *నా సిలువ దినదినము.* "హా … !" దినదినము? క్రైస్తవ్యము ఒక జీవితము – ఒక కదలిక కాదు. "… నేను దిన దినం చనిపోవుచున్నాను" అని పౌలు దుఃఖముతో చెప్పాడు (1 కొరింథీయులకు 15:31). జీవితము అనగా ప్రతిదినము – మరియు అలాగుననే క్రైస్తవ్యం. మనకు అనుదిన ఆహారము కావాలి (మత్తయి 6:11) మరియు

అనుదిన ఆత్మీయ ఆహారము కావాలి (అపొస్తలుల కార్యములు 17:11; హెబ్రీయులకు 3:13). ఆది సంఘమునకు అనుదినము చేర్చబడుచుండిరి (అపొస్తలుల కార్యములు 2:47; 16:5). రక్షణను పొందుటకు, ఒక పాపి తనకుతానుగా మరణించాలి మరియు అనుదినము తన సిలువను ఎత్తుకొనాలి. అక్కడ రెండు వేర్వేరు పనులున్నవి, ఒకటి కాదు. "తనను తాను ఉపేక్షించు కొనుటతో" "సిలువమోయుటను" కలవర పెట్టకు. "సిలువ – మోయుట" అనుదానితో తికమక పడకూడదు.

అనుదినము మనకు తాజా క్షమాపణ అవసరం. నిన్నటి క్షమాపణ ఈ దినమునకు కాదు లేదా రేపటికి కాదు. మార్పుచెందినప్పుడు మనము ఒకే సారి చనిపోము మరియు చనిపోయినవారముగానే ఉండిపోము. అనుదినము చనిపోవడం అన్నది ఒక అనుదినం కోరుకొన్నది. క్రీస్తుతో కూడ సిలువ వేయబడిన జీవితమును జీవించు క్రైస్తవులముగా ఉండుటకొరకు మనము జీవిస్తున్నాం. క్రైస్తవులముగా, మనం ...

... ఒక్కే ఒక మార్గమును ఎదుర్కొంటున్నాం.
... ఎప్పటికీ వెనుకకు తిరగం.
... ఎన్నటికీ సొంత ప్రణాళికలను కలిగియుండం.
... క్రీస్తు మన మనస్సు ద్వారా ఆలోచించగల మనస్సును కలిగియున్నాం.
... క్రీస్తు మన హృదయాల ద్వార ప్రేమించగల హృదయమును కలిగియున్నాం.
... క్రీస్తును మన స్వరాల ద్వారా మాట్లాడగల స్వరాలను కలిగియున్నాం.
... క్రీస్తు మన శరీరముల ద్వారా పరిచర్య చేయగల శరీరములను కలిగియున్నాం.

నీవు చేయగలిగిన దానికంటె సిలువే అతనికి అవసరం అని మరొకరిని కనుగొనునంతవరకు నీ సిలువను మోయుము – కనుగొన్నప్పుడు దానిని అతనికి యివ్వు. (నీవు ఎప్పటికి ఇష్టపడవు.)

(3) *నా సిలువ నా బాధలలో ఒక బాధ కాదు.* "ఈ కష్టము నేను మోసే సిలువ అయ్యున్నది," అని చాలామంది అనుకొందురు. "సిలువ" అని యేసు చెప్పాడు, కాని "సిలువలు" అని చెప్పలేదు. ఒక సిలువ అనగా "మనము ఎత్తుకొనే" ఏదో ఒకటి అయ్యున్నది, కాని "దానితో ఉండడం" కాదు. ఈ రకమైన ఆలోచన క్రైస్తవులను నేరస్తులనుగా తగ్గించును. లేఖనములలో గలతీయులకు 2:20, 21 చాలా ఎక్కువ "స్వార్థం–నింపబడిన" ఒక భాగం; అది "తనను తాను సమర్పించు" కొనుటను గురించి మిక్కిలిగా చెప్పుకొన్న లేఖనములలోని భాగం. ఎనిమిది వ్యక్తిగత సర్వ నామములు ఈ భాగమునందు ఉపయోగించబడినవి. "నేను" అన్నది ఐదు సార్లు; "నాకు" అన్నది మూడుసార్లు ఇక్కడ కనబడుచున్నవి. గొప్ప వైరుధ్యం ఏమైయున్నది? మనలను మనము సిలువ వేసుకొనడం నిజ జీవితమును అనుమతించును. ఒక చనిపోయిన మనిషిని ఒకరు చంపనూలేరు లేదా హాని చేయనూలేరు. మనలో కొందరు పూర్తిగా చనిపోయిన వారం కాదు. అన్నిటి విషయమై మరణించిన ఒకడు దేనినైనా విడచిపెట్టు సామర్థ్యమును కలిగియుండును. క్రైస్తవుడు సేవ సేయుటకు ముందు తను చనిపోయినవాడుగా ఉండవలయును.

(4) *నా సిలువ కష్టమైనది లేదా దుఃఖకరమైన ప్రాణ సమర్పణ కాదు.* నా సిలువ ఆనందమును సూచించును, శంకించునటువంటి "దుర్భరమైన మరియు విచారమైనది" కాదు (చూడు యోహాను 15:11–14; రోమీయులకు 14:17; 15:13; హెబ్రీయులకు 12:2; యాకోబు 1:2; 1 యోహాను 1:4; 3 యోహాను 4). విచారించదగినదేమనగా, దోషమును గురించి మనకు తెలుసు, కాని కృపను గూర్చి మరియు కృతజ్ఞతను గూర్చి మనకు తెలియదు. ఆనందం లేని ఆత్మ త్యాగమును బోధించకు. సువార్త సందేశమును స్టోయికిజంకు తగ్గించకు. సిలువను ఎత్తికోవడ మనేది వ్యతిరేకమైనది కాదు; అది ఆనందదాయకమైనది, దుఃఖకరమైనది కాదు. విజయవంతమైన జీవితమునందు ప్రతిఫలించును, మానసిక రోగి యొక్క బలిదానం కాదు. "దేవుని యొక్క క్షమాపణలో" జీవించుటకు మనము పిలువబడ్డాం.

(5) *నా సిలువ క్షమాపణను అంగీకరించుచు మరియు రక్షణను యితరులతో పంచుకోవడం.* నా సిలువ ఎత్తుకొనుట అనగా, క్షమింపబడిన వారుగా జీవించడం, ఇతరులను క్షమించడం, మనము స్వార్థం విషయమై మరణించడం ద్వారా మనము యితరులకు బోధించగలం మరియు సేవచేయగలం (చూడు 1 యోహాను 3:16–18). యితరులను క్షమించుటకు మనకు సిలువ ఒక పిలుపైయున్నది. మనం దేనిని యిచ్చుటకు నిరాకరింతుమో దానిని మనం పొందలేం. ఒకడు కృపను అంగీకరిస్తేనే, అతను దయను నేర్చుకొనలేడు.

ప్రతి వ్యక్తి తాను యేసు యొక్క బలివైపు ఎలాగు స్పందించునో నిర్ణయించుటను బట్టి "సిలువను గూర్చి తన సొంత పుస్తకమును వ్రాయును." నేను నా పుస్తకమును వ్రాసాను; ఇప్పుడు నీది వ్రాయండి!

*సిలువే ...*
*తప్ప మరొక మార్గం లేదు!*

---

సూచన

[1]Martin Luther King, Jr., "Challenge to the Churches and Synagogues," *Challenge to Religion*, ed. Mathew Ahmann (Chicago: Henry Regnery Co., 1963), 168.